# అవార్డుల కోసం సేవ చేయకూడదు

## 'సర్వీస్ అబౌ సెల్ఫ్' అవార్డు గ్రహీత బొమ్మిరెడ్డి



రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు కళ్యాణ్ బెనర్జి నుంచి అవార్డు అందుకుంటున్న బొమ్మిరెడ్డి (పాతచిత్రం)

**గూడూరు, న్యూస్‌లైన్ :** సేవా దృక్పథంతో సమాజానికి తమ వంతు సేవ చేయాలేగాని, అవార్డుల కోసం చేయకూడదని రోటరీ పాస్ట్ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి అన్నారు. ఈయనకు 'సర్వీస్ అబౌ సెల్ఫ్' అవార్డు వచ్చిన సందర్భంగా రొటేరియన్లు ఆదివారం ఆయన్ను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని 210 దేశాల్లో 12 లక్షల మంది రొటేరియన్లలో 150 మందిని మాత్రమే ఈ అవార్డు ఎంపిక చేస్తారని, అలాంటి అరుదైన అవార్డు తనకు రావడం ఆనందం కలిగిస్తోందన్నారు. అలాగే బాధ్యతను కూడా మరింత పెంచిందన్నారు. రెండు వారాల క్రితం బెంగుళూరులో రోటరీ ఇంటర్నేషనల్ 2011-12 అధ్యక్షుడు కళ్యాణ్ బెనర్జి నుంచి ఈ అవార్డును అందుకున్నానన్నారు. గూడూరులో ఇప్పటివరకు ఎవరికీ ఈ అవార్డు లభించలేదన్నారు. జిల్లాలో రెండో వ్యక్తినన్నారు. రొటేరియన్ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ రోటరీ పరంగానే కాకుండా ఇతర సేవలను పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారన్నారు. సురేంద్ర డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ స్థాపించి నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కార్యదర్శి మయూరి శ్యామ్, రొటేరియన్లు దశరథరామిరెడ్డి, మునిగిరీష్, దయాకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, హరిశ్చంద్రారెడ్డి ఉన్నారు.